ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
శనివారం, మార్చి 22, 2025 | సంపుటి - 20 | సంచిక 171 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

**కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ**

**సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్**

**18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్**



బెంగళూరు : కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. 2లో

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

**ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు**

**నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్**



**మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయా లని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.**

హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించు కోవాలని అధికారులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో



# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

**వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్**

**ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ**

న్యూఢిల్లీ :

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు..ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు. 'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల 2లో

## తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

**మీరు..మీ కుటుంబం కలసి రాష్ట్ర పరువు తీసారు**

**మండలిలో కవితకు సీతక్క ఘాటు సమాధానం**

హైదరాబాద్ : శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, 2



# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్


**ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్**

**రైతు రుణమాఫీలోనూ మోసాలు**

**అందరికీ అందని రైతు భరోసా సాయం**

**శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు**

**రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేననీ, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చారని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు.**



హైదరాబాద్ : శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మిగతా 2లో

## ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

హైదరాబాద్ : రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా 2లో

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్

**133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు**

**బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు**

**108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్**



హైదరాబాద్ : తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. మిగతా 2లో

# రోడ్లపై హరీష్‌రావు గొప్పలు

**బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు**

**వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్**

**దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు**

**గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి**



హైదరాబాద్ : వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్ధపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. 2లో

## బీజేపీ,కాంగ్రెస్‌పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

**ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్**

హైదరాబాద్ : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని మిగతా 2లో



# హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజువారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు. సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.

## రోడ్లపై హరీష్ రావు గొప్పలు

అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్దమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు

### వాతావరణ కేంద్రం హెచ్చరిక

### పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

హైదరాబాద్ : తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం

### సిబిఐని ప్రతివాదిగా చేర్చాలని సునీత వినతి

### కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా.. పురోగతి ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి ఈ హత్య చోటు-చేసుకుందని.. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగు తోందని.. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు. సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు ఇచ్చారనీ.. అయితే, హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరదు గనక హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ అధికారులు చెబుతుండటంతో.. దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు- తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు- ఈ కేసులో నిందితులందరికీ నోటీ-సులు వ్యక్తిగతంగా నోటీ-సులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్

ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్‌ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

## ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ-ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

### హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్ : బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్షం.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

న్యూఢిల్లీ : మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.

## సిఎంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

### అభివృద్ధి పను గురించి మాట్లామన్న హరీష్ రావు

### మెడికల్ సీట్లు పెంచాలని కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు. డీఎంకే పార్టీ వాళ్ళు పిలిచారు అని మేము వెళ్తున్నాం.. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ అని పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు.. అది ఎప్పుడు వస్తుందో కూడా నాకు గుర్తు లేదు అని తేల్చి చెప్పారు. అలాగే, వీరితో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ సైతం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసం ముఖ్యమంత్రిని కలిసినట్లు- తెలిపారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం



హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు

తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం

కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి

ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు

రాజ్యసభలో హోంమంత్రి

## అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ : రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తామని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు-చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ. 1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## సీసీ రోడ్లను మరో సారి పరిశీలించిన క్వాలిటీ అధికారులు.



ముత్తారం. మార్చి. 18. (ది క్రైమ్ న్యూస్): ముత్తారం మండలంలోని హరిపురం, ముత్తారం, అడవిశ్రీరాంపూర్ గ్రామాలలో సిసి రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం మరోసారి పరిశీలించారు. సీసీ రోడ్లు నిర్మించే సమయంలో రోడ్డు కింద చిప్స్ కు బదులు బండరాళ్లను వాడినట్లు గుర్తించామని అన్నారు. దీనిపై నివేదికను రూపొందించి ఉన్నతాదికారులకు పంపనున్నట్లు తెలిపారు. కాగా సీసీ రోడ్లు నిర్మాణ నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయవలసి ఉంటుంది. కాగా మండలంలో గతంలో సీసీ రోడ్లు నిర్మించి సంవత్సరాలు గడిచిన నేటి వరకు మట్టి పోయకుండా వదిలేసిన సీసీ రోడ్లు చాలానే ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గతంలో నిర్మించిన రోడ్లను పరిశీలించి సంబంధిత గుత్తేదారులపై, ఎంబి రికార్డు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ పరిశీలనలో ఏఈఈలు దివ్యశ్రీ, మాన్విత , పిఆర్ఏఈ వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గీతాన్ని అవమానపర్చిన నితీష్

### క్షమాపణలు చెప్పాలని తేజస్వీ డిమాండ్

పాట్నా : బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. 'బీహారీ'గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. 'ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.

## నువ్వన్న మాటకు ఇప్పుడు నీ ఎంబడున్నోళ్ళకు సోయి రావడం లేదా ?

### మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్



తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లిపై, కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అసభ్య వ్యాఖ్యలపై మండిపడుతూ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో శుక్రవారం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షుడు అట్లా అనీల్, ఉపాధ్యక్షురాలు ముంజ స్వాతి-శ్రీకాంత్ గౌడ్, మానకొండూర్ మండల అధ్యక్షుడు కోంద్ర సురేష్ మాట్లాడుతూ.........
అవినీతికి కేరాఫ్ అడ్రస్ అయినా రసమయి బాలకిషన్ ఏడాది పాటుగా ఫామ్ హౌస్ కే అంకితమైందే కాక సమావేశాలు పెట్టి ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రసమయి ఎమ్మెల్యేగా చేసిన అవినీతి, కుంభకోణాలు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని కెనాల్ కాలువ ద్వారా నీళ్లను ఫామ్ హౌస్ కి మళ్ళించేందుకు రైతుల భూములను కబ్జా చేసిన చరిత్ర రసమయిదని ఆరోపిస్తూ పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేషిండో చూపాలన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనకు లాభం చేకూర్చేందుకే నియోజకవర్గంలో గల ప్రాజెక్ట్ లలోని నీళ్లు, నిధులు సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకు మళ్ళించాడని రసమయి అసమర్ధ పాలనకు విసుగెత్తి ప్రజలు చెప్పుతో కొట్టకుండానే ఓటుతో బుద్ధి చెప్పినా మాజీ ఎమ్మెల్యేగా సమావేశాల్లో ఎలా మాట్లాడాలన్న ఇంగిత జ్ఞానం రసమయికి ఉండాలని మండిపడ్డారు. పార్టీ మారినోళ్ళు అప్పుడు నాది పట్టుకున్నరన్నవ్ కదా ఇప్పుడు నీ ఎంబడి ఉన్నోళ్లకు సోయి రావడం లేదా అంటూ విమర్శించారు. ఎల్ఓసీలపై అవగాహన లేకపోతే పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని అంతేగాని కేసిఆర్ ను అనుసరిస్తూ ఫాం హౌస్ కే అంకితమైన రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లిని విమర్శించే నైతికత లేదని కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని లేదంటే నియోజకవర్గం నుండి తరిమి తరిమి కొడతామని రసమయిని యువజన కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆదేపు అజయ్, కర్ర మణికంత, కర్రవుల సందీప్, రాపోలు నవీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి తక్షణ నోటిఫికేషన్లు

### ఓయూలో తెలంగాణ జెఎసి ఆందోళన

హైదరాబాద్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ ఎదుట నిర్వహించిన నిరసన అనంతరం జేఏసీ అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ- సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు- తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ అంశంపై చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

## లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

### వారి ఆప్యాయతకు ముగ్దుడైన చిరంజీవి

### తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి

హైదరాబాద్ : మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగాస్టార్ కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కా తమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా, తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాలని కూడా గుర్తు చేసుకున్నారు.. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు స్టేజిపై పవన్ మోదీని చిరంజీవి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించడం మనం చూశాం. అందుకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. ఆ రోజు చిరు కళ్లలో సంతోషం మనం ఎన్ని వేల కోట్లు- ఇచ్చిన కొనలేనిది. ఇక అదే సందర్భంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ , మోదీ కలిసి మాట్లాడుకున్న విజువల్స్ వైరల్ అయ్యాయి. అయితే తాజాగా యూకే ఫ్యాన్స్ మీట్ లో చిరంజీవి ఆ రోజు మోదీ తనతో ఏం మాట్లాడారో వివరించారు. ఆ రోజు మోదీ గారు మాట్లాడిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాను. తమ్ముడిని ఆహ్వానించి, ఆశీర్వదించిన తీరు ఆయన హృదయాన్ని తాకిందని, అది చూసి కన్నీళ్లు కూడా వచ్చాయని మోదీ చెప్పారని చిరంజీవి స్పష్టం చేశారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో మీరు చూపించారని ఆయన మెచ్చుకున్నారు అంటూ మెగాస్టార్ తెలిపారు.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

### అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది

### ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం

### ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నదదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే పక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు.

## ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

హైదరాబాద్ : ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలకు సమయం కోరారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించిందని హరిరామజోగయ్య తరపు న్యాయవాది తెలిపారు. మార్చి 31వరకు ఉన్న కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి ఆదేశించిన ప్రత్యేక ధర్మాసనం.. అందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

## త్వరలో స్వదేశానికి మరికొంతమంది అక్రమ వలసదారులు

న్యూఢిల్లీ : తాను గెలిస్తే అక్రమ వలసదారులను దేశం నుంచి సాగనంపుతానంటూ చేసిన శపథాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నెరవేర్చుకుంటున్నారు. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న పలు దేశాలకు చెందిన వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వందలాది మంది భారతీయులను కూడా స్వదేశానికి తరలించారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 300 మందికిపైగా భారతీయుల్ని ట్రంప్ సర్కార్ ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తరలించింది. తాజాగా మరో 295 మంది భారతీయుల్ని వెనక్కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు అక్రమ వలసల అంశంపై పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చింది. 'జనవరి 2025 నుంచి ఇప్పటి వరకూ మొత్తం 388 మంది భారతీయుల్ని అమెరికా వెనక్కి పంపింది' అని రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు.

# సంపాదకీయం

## దక్షిణాధిపత్య రాజకీయం!

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రప్రాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

# నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ



### డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ

### సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల

చెన్నై : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.

## హనీట్రాప్‌పై రాజకీయ దుమారం

### సిబిఐ విచారణకు బిజెపి పట్టు

### విచారణలో దోషులను వదలోమన్న సిఎం

బెంగళూరు : కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై 'హనీ ట్రాప్' వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నది. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష భాజపా నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని.. చట్టప్రకారం దోషులకు తప్పక శిక్ష పడుతుందని వ్యాఖ్యానించారు. ఉన్నతస్థాయి కమిటీ-తో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ అసెంబ్లీలో భాజపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. దీంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీ-వల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటు-న్నారని పేర్కొన్నారు.

## సూడాన్‌లో రాజకీయ అనిశ్చితి

### అధ్యక్షభవనాన్ని స్వాధీనం చేసుకున్న సైన్యం

న్యూఢిల్లీ : దాదాపు రెండేళ్ల తర్వాత సూడాన్ సైన్యం ఖార్టూమ్‌లోని అధ్యక్ష భవనాన్ని ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ నుంచి తిరిగి స్వాధీనం చేసుకొంది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై ఆర్ఎస్ఎఫ్ వర్గాలు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. దాదాపు రెండేళ్ల క్రితం రాజధాని ఖార్టూమ్‌లో భయంకరమైన అంతర్యుద్ధం మొదలైంది. దీంతో ఆ నగరంలోని చాలా ప్రాంతాలను ఆర్ఎస్ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. తాజాగా ఈ ప్రదేశంపై పట్టు- సాధించడం సైన్యానికి అతిపెద్ద విజయమనే చెప్పొచ్చు. ఇటీ-వల ఆర్మీ మధ్య సూడాన్‌లోని ప్రాంతాల్లో వరుసగా విజయాలు సాధిస్తోంది. గురువారం రిపబ్లికన్ ప్యాలెస్ వద్ద డ్రోన్లు, యుద్ధ విమానాలు దాడులు చేశాయి. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన.. రెండు బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈవిషయమై సైన్యాధినేత అబ్దుల్ ఫతాఅల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు.. తీవ్రస్థాయికి చేరడంతో అంతర్యుద్ధం మొదలైంది. ఆ తర్వాత అధ్యక్ష భవనం, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి వాటిని ఆర్ఎస్ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. ఇక ఈ యుద్ధాన్ని ఆపేందుకు యత్నించిన ఐరాస సంస్థలను కూడా దేశం వీడేలా చేశారు.

## ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం


హైదరాబాద్ : అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మచ్చబోల్లారంకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం అయ్యారు. తమ కుమార్తెలు రెండు రోజుల నుంచి కనబడడం లేదని బాలికల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాలికల పేరెంట్స్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇన్ స్టా గ్రామ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు బాలికలిద్దరితో కలసి ఓయో రూమ్‌లో గడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరు ఈసీఐఎల్, మరొకరు దమ్మాయి గూడకు చెందిన వారిగా సమాచారం. కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఈ నెల 11న హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక తనకు పరిచయమున్న 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కొద్ది రోజులకు పోలీసులు వెతికి పట్టుకున్నారు. భరోసా సెంటర్?కు తరలించి విచారించడంతో బాలిక ప్రెగ్నెంట్ అని తేలింది. నిందితుడిపై పోక్సో (ప్రోటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్‌సెస్) కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. అనంతరం బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ తరహా కేసులు గణనీయంగా పెరుగుతుండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది.

## ఒక ప్రశ్నా పత్రానికి బదులు.. మరో పత్రశ్నా పత్రం

### పదో తరగతి విద్యార్థులు షాక్.. రెండుగంటల సమయం వృథా


### విచారణకు ఆదేశించిన కలెక్టర్

హైదరాబాద్ : అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## సత్యానికి ఓటమి తాత్కాలికమే !

తిరుమల : సత్యానికి తాత్కాలిక ఓటమి ఉంటుంది. అయితే శాశ్వత కీర్తిని మాత్రం పొందుతుంది. మన పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు ఇదే చెబుతున్నాయి. సత్యం మరచిన వారు సమాజంలో అరచకాలకు పాల్పడతారు. సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలోసత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లి ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింప బడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి. అప్పుడే మనిషి సుఖశాంతులతో జీవించగలడు.



ఆధ్యాత్మికం

ది క్రైమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

- తొలి రోజు 99.87% మంది విద్యార్థులు హాజరు
- 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలంలోని వాణి హైస్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "భగవద్గీత" పారాయణం పోస్టర్ల ఆవిష్కరణ



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక భారత్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) కార్యాలయంలో శుక్రవారం సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు "భగవద్గీత పారాయణం" పోస్టర్లను ఆవిష్కరించారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సమితి సభ్యులు మాట్లాడుతూ.. ఈనెల 23 ఆదివారం ఉదయం 9 గంటలకు మంథనిలోని శివ కిరణ్ గార్డెన్ లో, 5000 మంది భక్తులతో నిర్వహిస్తున్న సామూహిక గీతా పారాయణంలో హిందువులందరూ పాల్గొనాలని కోరారు. ఇక ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు మంతెన శ్రీనివాస్, విక్రమసింహారావ్, కృష్ణమూర్తి, అశోక్, ఆవుల రాజేష్ యాదవ్, ముత్యాల బాలయ్య, మూకిరి రాజు, ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్, మారేపల్లి శ్రీనివాస్, ఐలవేని అనిల్ కుమార్, అంకం కుమార్, ఆకుల కుమార్ గౌడ్, రాజమొగిలి, హనుమాన్ ఆలయ పూజారి సుమంత్ పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో: చిరుమర్తి రాజు



**కూకట్ పల్లి మార్చ్ 21 (ది క్రైమ్ న్యూస్):** సూర్యాపేటలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాశన సభ్యుడు గాదరి కిషోర్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నోటికీ వచ్చినట్లు బూతులు మాట్లాడిన కిషోర్ వెంటనే ముఖ్యమంత్రికి బేశరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు చిరుమర్తి రాజు డిమాండ్ చేసారు. ఇంకాఅధికారంలో ఉన్నామనే అహంకారంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, తుంగతుర్తిలో నిన్ను బొంద పెట్టినా ఇంకా సిగ్గురాలేదని ఎద్దేవా చేసారు. మీ బలుపు వల్లనే మీ పార్టీనీ చీదరించు కున్నారని, అని అన్నారు. ఇంకోసారి ముఖ్యమంత్రి పైన పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని, నాలుక చీరేస్తాం అని హెచ్చరించారు. మీ నాయకులకు, మీకు పిచ్చి లేచి ఏం మాట్లాడుతున్నారో అర్థంఅవ్వటం లేదని వెంటనే పిచ్చిఆసుపత్రిలో చేరాలని సూచించారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

- ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా



**ఎండపల్లి, మార్చి 21(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత పాలకులు నిరుపేద ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా కార్పొరేషన్ చైర్మన్ గా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాల్వ సుజాతక్కను చైర్మన్ గా నియమించడం అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. దీనికిగాను యావత్ తెలంగాణ రాష్ట్ర నిరుపేద ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్ కు రుణపడి ఉంటామని అన్నారు. అలాగే ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆదుకోవాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద ఆర్యవైశ్య యువకులకు ప్రాధాన్యత కల్పించి, రుణ సాయం అందించాలని కోరారు.

## విద్యార్థులకు సింగరేణి విద్యాధికారి ఆశీస్సులు

**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా సెక్టార్.3 పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుక్రవారం సంస్థ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్ ఆశీస్సులు అందించారు. ఉదయం ప్రధాన కార్యాలయం కొత్తగూడెం నుండి స్థానిక పాఠశాలకు వచ్చిన ఆయన సెక్టార్.3 పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పరీక్ష సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను వివరిస్తూ.. ఆందోళనలకు గురికాకుండా పరీక్షలు బాగా రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలంటూ ఆశీస్సులు అందజేశారు. అలాగే సింగరేణి సంస్థ సిఎండి బలరామ్ కూడా మీకు ఆశీస్సులు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇక ఎడ్యుకేషనల్ సెక్రటరీ వెంట పాఠశాల కరస్పాండెంట్, ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సుందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.



# ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం

- శ్రీరంగం ఫౌండేషన్ కో.చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం



**కూకట్ పల్లి మార్చ్ 20 (ది క్రైమ్ న్యూస్):** మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే నిజమైన సమానత్వం, న్యాయం సాధించబడతాయని ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో.ఆర్డినేటర్ విజయలక్ష్మి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపు ఇందిరా ఫెలోషిప్ కన్వీనర్ విజయలక్ష్మి, రమణి రెడ్డి ఆధ్వర్యంలో బేగంపేట్ లోని తాతచారి నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బూట్ క్యాంప్ గొప్ప విజయాన్ని సాధించింది. బూట్ క్యాంపు కి ముఖ్య అతిధిగా విచ్చేసిన సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ, శ్రీరంగం ఫౌండేషన్ కో.చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం, జాతీయ పరిశోధనా అధిపతి హానికా రేషే ఏఐసీసీ, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ లు హాజరు అయ్యారు. ఇందులో ప్రముఖ అతిథి ఆహ్వానితుల నుండి శక్తివంతమైన, ప్రేరణాత్మక ప్రసంగాలు చేసారు. సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలిమ తన మాటలతో హాజరైన వారిని ప్రేరేపించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు ఇందు శ్రీరంగం మహిళలను శక్తివంతం చేయడం, మహిళలకు నిజమైన నాయకత్వం అనే తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. సమాన హక్కులు, యాజమాన్యం అనే ఆలోచన ఆధారంగా మహిళా కేంద్రీకృత రాజకీయాలను బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి మహిళా రాజకీయ నాయకులను సృష్టించడం శక్తి అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఏ.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడంలో, ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయమైన ప్రభావవంతమైన అనుభవంగా మార్చింది. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చల్



మల్కాజిగిరి జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షులురాళ్లు కృష్ణవేణి, రాధ, రజిత, జోజమ్మ, చంద్రకళ, జ్యోతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి మార్చ్ 21 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ శాసనసభలో బీ.సీ లకు 42 శాతం, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ, 42 శాతంతో పాటు, బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మద్దతు పొందిన ప్రభుత్వమని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వమని అన్నారు. మహిళలకు ఎన్నో అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేపట్టారని, నీరుపేదలైన అన్ని వర్గాలకు సంబంధించిన వారికి ఉపాధి కల్పించే దిశగా రాజీవ్ యువ వికాసాం పథకం ప్రవేశ పెట్టారని, ఈ పథకం ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, యాదగిరి, ముజీబ్, మహేష్, ఖలీమ్, షకీల్ మున్నా, మోజెస్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మధులత, రామదాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసం పథకం యువత సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు అందించేందుకు యువ వికాసం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. పథకం అమలు పట్ల పెద్దపల్లి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్, మండల అధ్యక్షులు జడల రాజు, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రాకేష్, మహేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని స్వీట్ షాప్, బేకరీలకు జరిమానా



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు , స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న స్థానిక హనుమాన్ నగర్ లోని న్యూ అశోక్ థియేటర్ పక్కన గల ఒక బేకరీ, మరొక స్వీట్ షాపుకు రూ 20,000/- జరిమానా విధించి వసూలు చేశారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించినా, నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## "ఇందిరా మహిళా శక్తి" క్యాంటీన్‌ను ప్రారంభించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**కూకట్ పల్లి మార్చ్ 20 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ లోని 7వ ఫేస్ లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్" ను ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డిలు పాల్గొని మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరురాళ్లను చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అనంతరం బండి రమేష్ క్యాంటీన్ నిర్వహిస్తున్న యమునా టీం కి అభినందనలు తెలిపారు. ఇలాంటివి రాబోయే కాలంలో మరెన్నో ప్రారంభించాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ఐ.ఎన్.డి.సి సెంట్రల్ కమిటీ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైఖేల్ , డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, బండి సుధా, లక్ష్మీ అరవింద, పొడుగు అప్పారావు, నజీర్, అక్బర్, శివ చౌదరి, రమణ, కూకట్ పల్లి క్రిస్టియన్ మైనార్టీ కో.ఆర్డినేటర్ క్రిస్టోఫర్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

- రెవెన్యూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.యూ.పి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్.ఆర్.యూ.పి సవరణ




వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్, బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్" సేవలు అభినందనీయం









**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి మార్చ్ 20 (ది క్రైమ్ న్యూస్):** ప్రజలకు సేవ చేయాలనే మంచి ఆలోచనతో "యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్" వారు చేస్తున్న సేవలు అభినందనీయమని కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీలో "యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్" సంస్థ ఆధ్వర్యంలో, జె.టి.ఎక్స సంస్థ వారి సహకారంతో డివిజన్ లోని మహిళలకు శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలకి అనుగుణంగా వారికి కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, నిత్యావసర సరుకులు అందిస్తూ వారి భవిష్యత్ కు భరోసాని కల్పిస్తూ నిర్వహించిన మహిళా జీవనోపాధి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ఆయన చేతులమీదుగా కుట్టు మిషన్లు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్" సంస్థ వారు తమ డివిజన్ లో ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. కరోనా విపత్తు సమయంలో కూడా ఎంతో మందికి సహాయం చేసి ఆదుకున్నారని గుర్తుచేశారు. డివిజన్ లో ఉన్న పేద మహిళలకు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో శిక్షణను ఇస్తూ, చిన్న పిల్లలకు చదువులు చెప్తూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న "యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్" సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. భవిషత్తులో కూడా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేసి డివిజన్ లో ఉన్న పేద వారికి ఆసరాగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, పోశెట్టిగౌడ్, యాదగిరి, కుమార్, షేక్ బీబీ,"యునైటెడ్ వే ఆ హైదరాబాద్" సభ్యులు కె.రాములు, ప్రశాంత్, పి.రమేష్, టి.శ్రీపతి, ఎం.అక్షిత, కె.లక్ష్మి, ఈ. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్కౌంటర్‌లను నిలిపివేయాలి

- ఆదివాసి గిరిజనులలో చంపుతున్న అమీషా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం: జూపాక శ్రీనివాస్
- జిల్లా కార్యదర్శి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా




**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్థానిక ఎన్టిపిసి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఛత్తీస్ గడ్ బీజాపూర్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో దండకరణ్యంలో ఆపరేషన్ కుమ్మింగ్ పేరుతోటి కగార్ పేరుతోటి అమాయక గిరజనుల ప్రజలను ఆదివాసులను ఎన్కౌంటర్ చేస్తున్నారు వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అని, బిజెపి ప్రభుత్వం మోడీ అమిషాలు అడవుల్లో ఉన్న సంపదను కార్పొరేటర్ శక్తులకు దోచిపెట్టడానికి కుట్ర పలుతున్నారు అందులో భాగంగానే మావోస్తులను అంతం చేస్తామని చేస్తామని పదేపదే చెప్తున్నారు. వెంటనే ఎన్కౌంటర్లు నిలిపివేయాలని ఆదివాసుల పైన దాడులు ఆపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్ చేస్తుంది అని అన్నారు. 2024 నుండి 26 వరకు మావోయిస్టులేని దేశాన్ని తయారు చేస్తామని గొప్పగా చెబుతున్నారు మావోయిస్టులు లేకుండా చేయడం కాదు దేశంలో నిరుద్యోగం లేకుండా చేయండి అవినీతి లేని రాజకీయాలు చేయండి కులము మాత్రం పేరుతోటి చిచ్చు పెడుతున్న పెట్టడం మానుకోండి అనేక సంవత్సరాలుగా ఆదివాసుల హక్కులు కాలరాస్తున్నారు అని, రాజ్యాంగాన్ని తొక్కి హక్కులు లేకుండా చట్టాన్ని ధిక్కరిస్తూ తమ ఇష్టారాజ్యంగా వివరిస్తున్నారు అమీషా మోడీ తన ఎజెండా కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఖనిజ సంపదలను రాబందు లాగా దోసుకుపోవడానికి సిద్ధంగా ఉన్న కార్పోరేటర్లకు బిజెపి రెడ్ కార్పొరేటర్ పరుస్తుంది. ఇప్పటికే 98 మందిని పొట్టన పెట్టుకుంది గత సంవత్సరం 79 మందిని ఎన్కౌంటర్ పేరుతో పంపారు. అనేక మంది రాజకీయలు నక్సలైట్ ఏజెంట్ అనే మా ఏజెంట్ అని ఎన్నోసార్లు ప్రకటించారు. నక్సలైట్లు ఈ దేశ అభివృద్ధి కోసం పేద ప్రజల కోసం తమ ప్రాణాలు అర్పిస్తున్నారనేది ప్రజలకు అర్థం అవుతుంది. ఇప్పటికైనా ఆపరేషన్ కాగా నిలిపివేయాలి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి లేనియెడల ఉద్యమాలు తప్పవు మతతత్వ బిజెపి పార్టీకి బుద్ధి చెప్పవలసిన అవసరం ఉంది అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న మార్త రామన్న గొల్లపల్లి చంద్రన్న గూడూరు వైకుంఠం తుళ్ళ శంకర్ నరసయ్య రాజయ్యలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతతత్వశక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం

- భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల




గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అఖిలభారత యువజన సమాఖ్య పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక కార్యదర్శి ఆరెపల్లి మానస్, మార్కపురి సూర్య మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ఉరితాడును ముద్దాడిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని అతని జీవితం ఎంతోమంది యువకులకు ఆదర్శమని వారన్నారు. 23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా పార్లమెంట్ పై బాంబు వేసి తన స్వతంత్ర కాంక్షను తెలియజేసిన ధీరుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ అని అంతేకాకుండా స్వతంత్ర సంగ్రామంలో లాలా లజపతిరాయ్, గాంధీజీలు చేసే ఉద్యమానికి ఆకర్షితుడైన భగత్ సింగ్ విద్యార్థి దశనుండే స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనడం తో పాటు బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన ధీరుడు భగత్ సింగ్ అని అన్నారు. 1931 మార్చ్ 24 న భగత్ సింగ్ తో పాటు రాజ్ గురూ ,సుఖ్ దేవ్ లను ఉరితీయాలని నిర్ణయించినప్పటికీ అప్పటి చట్టాలకు వ్యతిరేకంగా 23న రాత్రి ఆ ముగ్గురిని ఉరితీసి ముక్కలుగా నరికి సట్లైజ్ నదిలో కలపడం జరిగిందని దాన్ని నిరసిస్తూ ఆనాడే వేలాది మంది ప్రజలు ఆ రాత్రంతా కాగడాలతో జైలు పరిసరాలను ముట్టడించారని వారు తెలిపారు. బ్రిటిష్ పాలకుల క్షమాభిక్షను తన అరికాలితో తన్ని ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ను పక్కనబెట్టి బ్రిటిష్ పాలకుల క్షమాభిక్ష పై బయటికి వచ్చి వారి అడుగులకు మడుగులొత్తిన సావర్కర్ జీవిత చరిత్రను ఈరోజు పాఠ్యపుస్తకాలో చేర్చడం దుర్మార్గ చర్యని అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించాలని , అలాగే భగత్ సింగ్ ను స్వాతంత్ర సమరయోధుడు గా గుర్తించి ఆయన జయంతి వర్ధంతి లను ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న విద్యార్థి యువత భగత్ సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మత చాందసవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మాచర్ల అంజి, తాళ్లపల్లి సురేందర్ , చంద్రగిరి ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్ రైడింగ్ ట్రాక్ వెంటనే పునరుద్ధరించాలి

- గని యాజమాన్యానికి కార్మిక నాయకుల వినతి



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా వకీల్ పల్లి గని లో శుక్రవారం ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు సందర్శించారు. ఉదయం గని కి వచ్చిన నాయకులు కార్మికులను కలుసుకుని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని గనిలోకి ప్రవేశపెట్టడం కొరకు తొలగించిన మ్యాన్ రైడింగ్ ట్రాక్ ను పునరుద్ధరించక పోవడం వల్ల కార్మికులు గనిలోకి నడుచుకుంటు వెళ్లడం కష్టతరం అవుతుందని, సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే ట్రాక్ ఏర్పాటు పనులు పూర్తి చేసి పునరుద్ధరించాలని కోరారు. అలాగే సేఫ్టీ ఓవర్ మెన్ గదుల్లో ధ్వంసం అయి ఉన్న పైకప్పుల కారణంగా, ప్రమాదం పొంచి ఉందన్నారు, ఇదే క్రమంలో నాయకులు సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా, సానుకూలంగా స్పందించిన ఆయన సాధ్యమైనంత త్వరగా మ్యాన్ రైడింగ్ ట్రాక్ పునరుద్ధరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక కార్మికుల నుండి సమస్యలు తెలుసుకున్న వారిలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు బి. శంకర్ నాయక్, నాయకులు ఎస్. మల్లేష్, కొంగర రవీందర్, సమ్మయ్య, విజయ్, జగదీష్. భానయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, అబ్బిడీ రాజిరెడ్డి, ఎడ్ల రాజు, అంజి, రాజమౌళి, ఐలయ్య ఉన్నారు.

# సనాతన ధర్మాన్ని నిలుపుకోవడంలో భగవద్గీత ఆవశ్యకం

- 5వేలమందితో భగవద్గీత పఠనం చారిత్రాత్మక ఘట్టం
- పరివారసమేతంగా పారాయణంలో పాల్గొనాలి
- సనాతన ధర్మప్రచార సమితి అధ్యక్షులు శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథని శ్రీనివాస్ అన్నారు. ఈనెల 23న మంథని కేంద్రంలో 5వేల మందితో భగవద్గీతా పారాయణం నిర్వహణలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భగవద్గీతను నిత్యం చదవడం వల్ల వ్యక్తి జీవనవిధానంలో మంచి మార్పు జరుగుతుందన్నారు. భగవద్గీత గొప్ప తనాన్ని గ్రహించిన అనేకమంది విదేశీయులు శ్రీక్రిష్ణతత్వాన్ని గ్రహిస్తున్నట్లు వివరించారు. 9నెలల అంతరిక్ష యాత్ర అనంతరం భూమికి చేరుకున్న సునితా విలియం తనవెంట వినాయకుడి ప్రతిమతో పాటు భగవద్గీతను తీసుకెళ్ళినట్లు పేర్కొనడం మామూలు విషయం కాదన్నారు. ప్రతీ హిందువు తన జీవితంలో భగవద్గీతను చదవడంతో పాటు, తమతమ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా మంథనిలో తలపెట్టిన మహా భగవద్గీత పారాయణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పారాయణ కార్యక్రమంలో సాధు సంతులు, ప్రవచనకారులు, హిందూధర్మ ప్రచార స్వామీజీలు పాల్గొననున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం భగవద్గీత కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సనాతన ధర్మప్రచార సమితి ప్రతినిధులు పుప్పాల విక్రమసింహారావు, క్రిష్ణమూర్తి, బండారి సురేష్ కుమార్, కొండమనేని అశోక్, ఆవుల రాజేష్, మంథని క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

- అక్రమ వ్యాపారాలపై రౌండ్ టేబుల్ సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బొంకూరి.సురేందర్ సన్ని అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు. ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు. ఎప్రిల్ 13న మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, కావేటి రాజ గోపాల్, మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, కొండ సుధాకర్, సయ్యద్, జమీల్, నరసింహ, బొడ్డుపల్లి రమేష్, సందీపం సుదర్శన్, తబ్రెజ్, తాళ్ళపెల్లి అంజయ్య, అరేపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, మాచర్ల రమేష్ , బొంకూరి హెవన్ కుమార్, కళ్ళేపల్లి విజయ్, కల్లెపల్లి సతీశ్, అలువాల రాజేందర్, వడ్లూరి నాగరాజు, పెండ్యాల సురేందర్, తూముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కాంగ్రెస్ నాయకులు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కాలనీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో "ఆల్ ది బెస్ట్" తెలిపారు. ఆత్మ విశ్వాసం, పట్టుదల, నిరంతర శ్రమ.. విజయ తీరాలకు చేరుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. విద్యాభ్యాసంలో ప్రతి ఒక్కరికి 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, అలా అని ఒత్తిడికి గురి కాకుండా, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రశ్నలను సమగ్రంగా అర్థం చేసుకుని ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించి, రాబోయే రోజుల్లో మీ ప్రతిభతో తెలంగాణకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షిస్తూ.. పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు రాజేష్ ఆ ప్రకటనలో మరో మారు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# పదో తరగతి పరీక్షలు ప్రారంభం...

**జమ్మికుంట మార్చి 21 (ది క్రైమ్ న్యూస్):** పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు జమ్మికుంట మండల విద్యాధికారి. హేమలత టౌన్ సిఐ రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మండల వ్యాప్తంగా ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఆరు సెంటర్లలో మొత్తం విద్యార్థులు 1048 మంది పరీక్షలు రాస్తున్నట్లు, ఆర్ సెంటర్ లలో 70 మంది ఇన్విజిలేటర్లను లను ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలను కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జమ్మికుంట సిఐ రవి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులకు లేకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటులు చేసి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు, ఫ్యాన్లను ఏర్పాటు చేశారు. విద్యార్థుల కు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

# ధర్మపురి నృసింహుని హుండీ లెక్కింపు



**ధర్మపురి, మార్చి 21, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవస్తానం లో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగిందని ఆలయ ఇఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ హుండీల లెక్కింపు మొత్తం 81 రోజులకు గాను మొత్తం ఆదాయం రూ.66,లక్షల 2, వేల 628 రూ, మిశ్రమ బంగారం 59 గ్రాములు, మిశ్రమ వెండి 8.400 కిలోలు, 37 విదేశీ నోట్లు వచ్చినట్లు గా ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ, కరీంనగర్ ఎన్. సుప్రియ, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

- సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదు
- సింగరేణి యువ బలగం ప్రతినిధి గండి శ్రీనివాస్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** సింగరేణి ఆర్జీ- త్రి ఏరియాలోని ఓసిపి-టు లో ఈ పి ఆపరేటర్ గా పనిచేస్తున్న వాసాల రామాంజనేయులు ప్రవలిక కుమారుడు విశ్వసేనా జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట గ్రామంలో నివాసం ఉంటున్న మాతంగి కుమార్ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ మాతంగి మానస తన భర్త కుమార్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తనకు అన్ని జాగ్రత్తలు ఎంతో మనో ధైర్యంతో చూసుకుంటూనే , తన చిన్న పిల్లలను కూడా ముత్తారంలోని ఒక పెట్రోల్ బంక్ లో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటుంది. గతంలో మానస వల్ల అత్తమ్మ కి కూడా లయన్స్ క్లబ్ ద్వారా కల్వచర్లలో జరిగిన కంటి వైద్య శిబిరం లో ఉచిత కంటి ఆపరేషన్ చేపించడం జరిగింది. వీరి కుటుంబ పరిస్థితిని మేకల మారుతి యాదవ్ ద్వారా సింగరేణి యువ బలగం టీంకి చెప్పగానే స్పందించి సహాయం చేసిన వాసాల రామాంజనేయులు కి కృతజ్ఞతలు మరియు సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మేకల మారుతి, గుండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉద్యోగాలు రాని కుటుంబాలకు న్యాయం చేయండి

- సి అండ్ ఎండిని కోరిన ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ కలిసి రెండు సంవత్సరాల కాలవ్యవధి లేదని మెడికల్ అన్‌ఫిట్ అయి ఉద్యోగాలు రాని కార్మికుల, వారి కుటుంబ సభ్యులకు. న్యాయం చేయాలని ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ కోరారు. మెడికల్ అన్‌ఫిట్ అయ్యి రెండు సంవత్సరాల కాల వ్యవధి లేదని వంద మంది కార్మికుల కుటుంబలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఆర్డర్ తీసుకువచ్చి వాళ్ళ పొట్ట కొట్టారు.మెడికల్ అన్ఫిట్ అయినా వారసత్వ ఉద్యోగాలు కోసం చెప్పులు అరిగిలే తిరిగిన అప్పటి ప్రభుత్వం , యూనియన్ వాళ్ళ మనసు కరగలేదు. ప్రభుత్వం వస్తే ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ఐఎన్టియుసి జనకప్రసాద్ ఈ రోజు ఈ వంద మంది కార్మిక కుటుంబాల గురించి మాత్రం ఐఎన్టియుసి తరుపున, ఎలాంటి కాలవ్యవధి లేకుండా "మెడికల్ అన్ఫిట్ ఫర్ ఫార్దర్ సర్వీసెస్" అయినా వాళ్ళకి ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ సిఎండీ నీ కోరారు.దీనికి సీఎండీ వీలైనంత త్వరగా "మెడికల్ అన్ఫిట్ ఫర్ ఫార్దర్ సర్వీసెస్" అయినా వాళ్ళకి ఉద్యోగాలు ఇచ్చేలా అవసరమైన చర్యలు తీసుకుంటనని తెలిపారు.ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, కోల్ సెక్రటరీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలియజేశారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సింగరేణి సీఎండీ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఐఎన్టియూసి సింగరేణి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు

**జమ్మికుంట మార్చి 21 (ది క్రైమ్ న్యూస్):** విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సారధ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర?ంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది. అలాగే వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ







డాక్టర్ చందు, ఎంపీడీఓ బీమేష్ , జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి, డాక్టర్ రాజేష్, డాక్టర్ హీమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితీ కార్యదర్శి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ రైలు తర్వాత సికింద్రాబాద్ వెళ్లేందుకు నూతన రైలు ప్రారంభించాలి

- నవజీవన్, హమ్ సఫర్, తమిళనాడు, జైపూర్, దక్షిణ్ రైళ్లను రామగుండం స్టేషన్ నిలుపుదలకు అనుమతి ఇవ్వగలరు
- సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ని కలిసిన వినతిపత్రం ఇచ్చిన ఫైట్ ఫార్ బెటర్ సొసైటీ నాయకులు
- రామగుండంలో రైల్వే ఆధారిత పరిశ్రమల స్థాపన ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్టంలోనే కోల్ ఇండస్ట్రియల్ ఏరియాగా కోల్ కారిడార్గా పేరొందిన ప్రాంతం రామగుండం పారిశ్రామిక ప్రాంతం అందులో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ నాలుగవ అతి పెద్ద స్టేషన్ గా పేరొందిందని కావున పలు కొత్త రైలు వేయవలసి ఉందని, నడుస్తున్న రైళ్ళను నిలుపుదల చేయవల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రోజున సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనజర్ అరుణ్ కుమార్ జైన్ రామగుండం రైల్వే స్టేషన్ విచ్చేసిన సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర లు కలిసి పలు ప్రధాన సమస్యలు జిఎం కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ భాగ్యనగర్ రైలు తరవాత ఒంటిగంట వరకు సికింద్రాబాద్ వెళ్లేందుకు రైళ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రాంతంలో సింగరేణి, ఆర్ఎఫ్సిఎల్, ఎన్టీపిసి, నగర పాలక సంస్థ, కేశరం సిమెంట్ ఫ్యాక్టరీ లాంటి పరిశ్రమలు ఉన్నాయని అందులో పనిచేసే సిబ్బంది తో పాటు ఇతర వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్థులు ప్రజలు, ప్రయాణికులు నిత్యం హైద్రాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు వెళ్తుంటారని ఉదయం 8 లేదా 9 గంటలకు మరొక నూతన ట్రైన్ ప్రారంభిస్తే అందరికి అందుబాటులోకి వస్తుందని వారికి తెలిపారు. అదే విధంగా సుమారు అలాగే గత 35 సంవత్సరాల నుంచి నిలుపుదల ఉన్న దక్షిణ రైలు నిలుపుదలను ఈ మధ్యనే ఎత్తివేయడం బాధాకరం అని దానివల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున వెంటనే దక్షిణ్ రైలు నిలుపుదలను అమలు చేయాలి కోరడం జరిగిందన్నారు. అదే విధంగా నవజీవన్, హమ్ సఫర్, తమిళనాడు, జైపూర్ రైళ్లను రామగుండం రైల్వే స్టేషన్ లో నిలుపుదలకు అనుమతి ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాం. పారిశ్రామిక ప్రాంతం అయిన రామగుండంలో రైల్వే ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేయగలరని అన్ని రకాలుగా వనరులున్న ప్రాంతంగా పేరుందని కావున రైల్వే అధారిత పరిశ్రమలు ఏర్పాటుకు అనుగుణంగా ఉంటుందని తమరి దృష్టికి



తీసుకస్తున్నాం అని తెలిపామన్నారు. అదే విధంగా రామగుండంలో మూసివేసిన లోకో ట్రిప్ శేడును తిరిగి నిర్మించాలని, రామగుండం రైల్వే స్టేషన్లో కాంట్రాక్టు ప్రాతిపాదికన పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ కార్మికులకు నేరుగా వారి ఖాతాలోకి వేతనాలు పడేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలోనే అటో క్యాబ్ డ్రైవర్లకు రెస్ట్ రూములు నిర్మించాలని, ముఖ్యంగా రామగుండంలో ఉన్నటువంటి రొటీన్ ఓవరహౌల్ షెడ్డు (ఆర్ఓహెచ్) షెడ్యూల్ విస్తరించాలి అన్నారు. అలాగే రాబోతున్న అతి పెద్ద పండగ శ్రీరామ నవమి పురస్కరించుకొని కాగజ్ నగర్ నుండి భద్రాచలం వరకు ప్రత్యేక రైలు నడిపించాలని కోరారు. రోజు రోజుకి రామగుండం రైల్వే స్టేషన్ ప్రాధాన్యత తగ్గించడం తగ్గుతూ వెళుతుందని దీనికి కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలని, వివిధ రకాల సాకులు చూపుతూ రామగుండంకు రావాల్సిన రైల్వేకు సంబంధించిన సంస్థలను విజయవాడ, కాజిపేట తరలించుకపోవడం బాధాకరం, కావున ఇప్పటికైనా పై విషయాలను మీ దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన డిమాండ్ చేసారు.

# భూ నిర్వాసితులకు తగిన సౌకర్యాలు కల్పించాలి: అదనపు కలెక్టర్ వేణు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** భూనిర్వాసితులకు తగిన సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు.సింగరేణి సంస్థ రామగుండం-త్రీ ఏరియాలోని ఓసిపి-టు ఉపరితల గని విస్తరణలో భాగంగా లద్నాపూర్ గ్రామంలో జరిపిన భూసేకరణకు సంబంధించి ఆ గ్రామ భూనిర్వాసితులకు రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో సుమారు 2 కోట్ల 66 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెండు అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, కమ్యూనిటీ హాల్, రామాలయం, రెండు వినాయక మండపాలకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ దాసరి వేణు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు.అనంతరం పునరావాస కేంద్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూనిర్వాసితుల పునరావాస కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వారికి ఏర్పాటు చేయాల్సిన ఇతర సౌకర్యాలు కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, మంథని ఆర్డిఓ, ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్ కె.సురేష్, రామగిరి మండల తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజా రాణి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాపతి బి.సుదర్శనం, ఇంచార్జ్ సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అస్వస్థకు గురైన పదో తరగతి విద్యార్థి

- చికిత్స చేసిన ప్రభుత్వ వైద్యాధికారి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** పదవ తరగతి విద్యార్థి పరీక్షా కేంద్రంలో అస్వస్థకు గురి కావడంతో చికిత్స ను డాక్టర్ ఉదయ్ కిరణ్ అందించారు. పదవ తరగతి పరీక్షకు హాజరైన బోడగుంట నందన్ వర్మ అస్వస్థతకు గురైన విద్యార్థికి తక్షణమే చికిత్సను అందించారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు జరిగే కేంద్రంలో శుక్రవారం బోడకుంట నందన్ వర్మ అనే బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన విద్యార్థి వాంతింగ్ చేసుకొని అశ్వతతకు గురి కావడం జరిగిందని తెలుసుకున్న అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ తక్షణమే అక్కడికి చేరుకొని ఆ విద్యార్థికి చికిత్స అందించి యధావిధిగా పరీక్ష రాయించడం జరిగింది. అనంతరం పరీక్ష ముగించుకుని అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ ఉదయ్ కిరణ్ అత్యవసర అంబులెన్స్ లో తాను స్వయంగా విద్యార్థిని తీసుకువచ్చి హాస్పిటల్లో చికిత్స చేసి మరుసటి రోజు యధావిధిగా పరీక్ష రాసే విధంగా విద్యార్థికి చికిత్స అందించి వారి కుటుంబ సభ్యులతో ఇంటికి పంపించడం జరిగింది. ఇలాంటి అత్యవసర చికిత్స అందించి మానవత్వం చాటుకున్న డాక్టర్ ఉదయ్ కిరణ్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



# దుర్భాషలాడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** దుర్భాషలాడిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవో సురేష్, మంథని సీఐ రాజు లను కలసి తీర్థాల కొమురయ్య శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ముత్తారం తాసిల్దార్ కార్యాలయం ముందు అధికార పార్టీ నాయకుడు మద్దెల రాజయ్య ఇష్టం వచ్చిన రీతిలో తనను దుర్భాషలాడారని, చంపుతా అని బెదిరించారని వెంటనే అతనిపైన, గత కొన్ని నెలలుగా ఇబ్బంది పెడుతున్న ఆర్ఐ శ్రీధర్ పైన చర్యలు తీసుకోవాలని తీర్థాల కొమురయ్య ఒక ప్రకటన లో పేర్కొన్నారు.



# ఎన్నికల సమయంలోనే కాకుండా క్రమం తప్పకుండా సమావేశమవ్వాలి

- సరళీకృత ఓటరు జాబితాలను అవసరమైన మేరకు ఎప్పటికపప్పుడు మార్పులు, చేర్పులు..
- మేడ్చల్ జిల్లా కలెక్టరు/జిల్లా ఎన్నికల అధికారి గౌతం

**శామీర్ పేట, మార్చ్ 21 (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికల సమయంలోనే కాకుండా క్రమం తప్పకుండా సమావేశమై అన్నీరాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలను, సూచనలను పరిగణలోనికి తీసుకోని భారత ఎన్నికల కమీషన్ కు పంపుతామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు/జిల్లా ఎన్నికల అధికారి గౌతం తెలిపారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ కు అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు గౌతం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో జనాభా పెరుగుతున్నందున ఓటర్లు కూడా పెరగడం జరుగుతుందని అందుకనుగుణంగా బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. సరళీకృత ఓటరు జాబితాలను అవసరమైన మేరకు ఎప్పటికపప్పుడు మార్పులు, చేర్పులు చేస్తూ అట్టి మార్పుల వివరాలను ను బిఎల్ ఎలు ఓటర్లకు తెలియజేయాలని తెలిపారు. సాధారణ అభ్యర్థనలు ఏమైన ఉంటే కమీషన్ దృష్టికి తీసుకువళ్లడం జరుగుతుందన్నారు. బూతులను షిప్టు చేయడం కష్టమని, అవసరమైన మేరకు కొత్త పోలింగ్ బూతులను కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఒకే కుటుంబ సభ్యులు వేరు వేరు బూతులలో ఓటరు నమోదు ఉన్నట్లయితే వారు ఫామ్ -8 లో బూతు మార్పుకు అప్లై చేసుకోవచ్చని సూచించారు. పార్టీ ప్రతినిధుల సూచనల మేరకు తండాలలో పరిశీలించి అవసరమైన చోట కొత్త బూతులను ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. ఇవన్ని చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాకారం అందించాలని పార్టీల ప్రతినిధులను జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే తప్పనిసరిగా క్లియర్ చేసుకొవాలని పార్టీ ప్రతినిధులకు కలెక్టరు సూచించారు. ఏవైనా సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

- మోకు దెబ్బ రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు నరస గౌడ్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు కోల నరసగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కమాన్ పూర్ మండలం నుండి జనగామ కు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు తరలి వెళ్లారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలబెట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లడం జరిగింది. జనగామ జిల్లాలో జరిగిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలు కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పదివేల పది లక్షల ఎక్స్గ్రేషియా వెంటనే అమలు చేసి గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా విడుదల చేసి తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది . దాంతోపాటు గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే మొత్తము గాయపడ్డ వారికి 15000 అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయలను కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దాంతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన మరో కార్యక్రమం గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈరోజు జరిగిన సమావేశంలో తీర్మానం ప్రకారం ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడగొని బుచ్చయ్య గౌడ్ , రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సగౌడ్ ,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లంతా అంజిబాబు గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానంద గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్ పెద్దపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భూషణవేన అఖిలేష్ గౌడ్ జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్ జిల్లా నాయకులు పంజాల రవి గౌడ్ పాల్గొని ఒకరోజు దీక్ష కార్యక్రమంలో కూర్చోవడం జరిగింది. కార్యక్రమం అనంతరం దీక్ష నిర్వాహకులు అంబాల నారాయణ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విర్మించడం జరిగింది.



# ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం

- సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధానించేందుకు ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా "అగ్రి రోబో"లే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు. సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు డా. సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా.రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా.బలరాం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## మానకొండూరులో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**మానకొండూర్( ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ,కొండపల్కలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోచంపల్లిలోని ఆదర్శ పాఠశాలలను కేంద్రాలుగా ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి ప్రారంభమైన పదవి తరగతి పరీక్షలను అధికారులు నిర్వహించారు. మానకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 217 మందికి 217 మంది విద్యార్థులు, కొండపల్కలలో 100 మందికి 100మంది విద్యార్థులు, పోచంపల్లిలో 176మందికి 176మంది విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన పరీక్షకకు హజరైనట్లు ఆయా పరిక్షా కేంద్రాల ఇంచార్జులు తెలిపారు. మానకొండూర్ పరీక్ష కేంద్రాన్ని స్క్వాడ్ స్వదేశ్ కుమార్ సందర్శించి పరీక్షా పర్యవేక్షణను, పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు.



## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ



**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు వెంకటరమణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి కుక్క కాటు మందులు ఆరోగ్య కేంద్రంలో ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతిరోజు తప్పకుండా విధులకు హాజరై రోగులకు బిపి షుగర్ మందులు నెలకు సరిపడాల్సి ఇవ్వాలని సూచించారు. నెలకు రెండు డెలివరీలు తప్పకుండా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యులు సల్మాన్. సిహెచ్ఓ రాజు నాయక్, సూపర్వైజర్ జుబీర్, ల్యాబ్ టెక్నీషియన్ మునీందర్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిల్ల

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయం చేస్తున్నారు. శుక్రవారం మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన అవిడపు రాజేశం వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం నిమిత్తం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి బాధితునికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించి ఆదుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పైన ప్రశంసల వర్షం కురిపించారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇది ఇలా పరిషత్ పాఠశాలలో 147 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇక్కడ రంగాపూర్, జూలపల్లి, రొంపి కుంట, కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా జక్కంశ్రీనివాస్,చీఫ్‌సూపర్డెంట్‌గాఇరువురాళ్లఓదెలు వ్యవహరించారు. పరీక్ష కేంద్రాలవద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## మహిళల భద్రతకే షీ టీంలు పనిచేస్తున్నాయి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** మహిళల భద్రతకే షీ టీంలో పనిచేస్తున్నాయని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, మంథని లోని అలోక్ హై స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, అలాగే యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్ను పున సమీక్ష చేయాలి

- ప్రజా పాలనలో అక్రమ అరెస్టులను ఖండించండి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** అసెంబ్లీ సమావేశాలు జరుగుచున్న తరుణంలో ఈరోజు తెల్లవారుజామున సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ను అరెస్టు చేసి మంథని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షకులను నిరాశపరిచిందని అన్నారు. విద్య వైద్య రంగాలకు అనుకున్న మేర నిధులు కేటాయించలేదని ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు ప్రస్తుత బడ్జెట్ లో ప్రవేశపెట్టిన అంశాలకు పొంతనలేదని భవిష్యత్తులో ఆరు గ్యారంటీ పథకాలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు ఉపాధి పథకానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా ప్రకారం నిధులను కేటాయించలేదని ఇందిరమ్మ ఇళ్లకు సరిపడా నిధులు కేటాయించలేదని మహిళలకు 2500 ఆర్థిక సహాయం అనే అంశం ప్రస్తావించలేదని ఈ బడ్జెట్ గ్రామీణ కర్షకులను కార్మికులను నిరాశపరిచిందని ఈ బడ్జెట్ను పున సమీక్ష చేయాలని ప్రజాపాలన పేరుతో అక్రమ అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.



# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ముత్తారం.మార్చి.21.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులో శుక్రవారం ముత్తారం పోలీసులు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున ముత్తారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఖమ్మంపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసు స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ పెద్ది లక్ష్మీరాజంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, మార్చి- 21:(ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



**భూపాలపల్లి, మార్చి - 21:(ది క్రైమ్ న్యూస్):** నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు తాత్కాలికంగా ఆయుష్ భవనం వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏ ఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేసవి పని వేళలు మార్చాలి

**- ఆర్.జి-వన్ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం అందజేత**

**- కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** మార్చి నెలలోనే వేసవి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున సింగరేణిలో ఆర్ జీ-వన్ డివిజన్ లోపనిచేస్తున్న అన్ని ఏరియాలో ఉన్న సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని కోరుతూ ఆర్ జీ-వన్ ఆఫీస్ చాంబర్లో జనరల్ మేనేజర్ కి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పని వేళలు మార్చాలని అన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు విధులు నిర్వహించాలని ముఖ్యంగా సివిల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ పని వేళలు మార్చాలని కోరారు. అలాగే అన్ని విభాగాల కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో అగోమ్య చరణంలో కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఉన్నాయని ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే కార్మికుల వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ కోరారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

- ఆర్.బి.ఎస్.కే లు వేసవి కాలంలో అంగన్వాడి కేంద్రాలలో పర్యటించాలి
- ఏప్రిల్ నెలలో బీ.పి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు జీవన విధానం మార్పు పై అవగాహన కల్పన
- టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ క్షయ శిబిరం , ఎన్.సి.డి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు. గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వేసవి కాలంలో వడ గాల్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే



పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత వర్గాలకు దేవుడు అంబేద్కర్ విగ్రహాల, తొలగింపు పై ఎంపీ గడ్డం వంశీ కృష్ణకు ఫిర్యాదు

- దళిత వ్యతిరేకులుగా మారుతున్న ప్రభుత్వ అధికారులు,
- తొలగించ వద్దంటూ జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన ఎంపీ
- ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 21:** దళిత బహుజన అనగారిన వర్గాలు,దేవుడిగా భావించే భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొంతమంది ప్రభుత్వాధికారులు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కూల్చివేస్తూ (తొలగిస్తూ) దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరోపించారు, ఈమెరకి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ,కృష్ణకు ఫిర్యాదు చేశారు యాక్సిడెంట్లకు కేరాఫ్ గా మారిన, వంక పంపు వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహము, జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహం, సింగరేణి స్టేడియం గ్రౌండ్ వద్ద గల నెహ్రూ విగ్రహం, న్యూ అశోక్ టాకీస్ బ్యాంకు పక్కనగల, ఇందిరా గాంధీ విగ్రహాల వల్ల ప్రయాణికులకు వాహనదారులకు అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఆటంకం,లేకుండా,, కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేశారని, ఎంపీకిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు, అంతేకాకుండా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, రామగుండం మజీద్ టర్నింగ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, కూల్చివేసేందుకు (తొలగించేందుకు) అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని ఎంపీ గడ్డ వంశీకి ఫిర్యాదు చేశారు, దళిత యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో, వైయస్ రాజశేఖర్ రెడ్డి మాదిగ మాదిగ ఉప కులాలు వరంగా భావించే, లెదర్ ఇండస్ట్రీని అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తే దానిని చేపల చెరువు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు, అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేస్తూ, దళితుల ఉపాధి అవకాశాలకు, ఉపయోగపడే లెదర్ ఇండస్ట్రీని, చెరువుగా మార్చేందుకు, కొంతమంది, ప్రభుత్వ అధికారులు, దళిత వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు, ఈమెరకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి స్పందించారు, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రధానంగా గోదావరిఖని ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించవద్దంటూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు, ఎంపీ, గడ్డం వంశీకృష్ణ కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు, మంతెన లింగయ్య పాల రాజేశం, బత్తుల శంకర్, ఇరుగురాల కిష్టయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ లు కృతజ్ఞతలు తెలిపారు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో దళిత వ్యతిరేక అధికారుల తీరుపై మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి,లక్ష్మణ్ కుమార్, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నీ కూడా కలిసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు.

# ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ఒక నమ్మకం, భరోసా కలగాలి

- రోడ్డు సేఫ్టీపై కమిషనరేట్‌లో సమీక్ష
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మొదల నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీపై ఒక నమ్మకం, భరోసా కలగాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-363, రాష్ట్ర రహదారి ఎస్‌హెచ్-1, ఎస్‌హెచ్-24, ఎస్‌హెచ్-08, ఇతర రోడ్లలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారి వివరాలు, ప్రమాదం గల కారణాలు, ప్రమాదాల నివారణ తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్, సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ర%ఝ% కమిషనరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్డు సేఫ్టీపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్‌ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సిపికి వివరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారులతో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబంధించిన కారణాలు గుర్తించాలని, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. రేడియం స్టికర్లతో



కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్‌లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్‌ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జిబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలను సందర్శించాలని, ప్రతి విషయం తెలుసుకోవాలని, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలని, రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రాముఖ్యత ఇవ్వాలని, నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయని, ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ






రవాణాను, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చని, డ్యూటీ సమయంలో సిబ్బంది, అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ , జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహించాలి అని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, రామగుండం ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఅర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజి

# కీళ్ల నొప్పులకు చెక్.. ఈ సూపర్ ఫుడ్స్ ట్రై చేయండి!



కీళ్ల నొప్పులు.. ఈ పేరు వింటేనే చాలామంది వణికిపోతారు. వయసుతో సంబంధం లేకుండా ఎందరినో వేధిస్తున్న సమస్య ఇది. కీళ్ల నొప్పులు రావడానికి ఎన్నో కారణాలున్నాయి. వంశపారంపర్యంగా రావచ్చు, ఆర్థరైటిస్ వంటి సమస్యల వల్ల రావచ్చు, లేదా శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉండడం వల్ల కూడా కీళ్ల నొప్పులు వస్తాయి. కారణం ఏదైనా నొప్పి మాత్రం నరకం చూపిస్తుంది. అయితే కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఈ నొప్పుల నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. కీళ్ల నొప్పులను తగ్గించే ఆహారాలు: చేపలు: సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి చేపల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించి కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. వారానికి కనీసం రెండుసార్లు చేపలు తినడం మంచిది. ఆకుకూరలు: పాలకూర, బచ్చలికూర, మెంతికూర వంటి ఆకుకూరల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పాలకూరలో ఉండే సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం కీళ్లలో మంటను తగ్గిస్తుంది. పండ్లు: నారింజ, బత్తాయి, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కీళ్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే బెర్రీలు, చెర్రీలు వంటి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కీళ్లలో మంటను తగ్గిస్తాయి. %ూశీషవతీవ౹ దీఎ% గింజలు, విత్తనాలు: బాదం, వాల్‌నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని రోజూ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. పసుపు: పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీగా పనిచేస్తుంది. పసుపును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. పసుపు పాలు తాగడం లేదా కూరల్లో పసుపు వేసుకోవడం మంచిది. అల్లం: అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కీళ్ల నొప్పులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అల్లాన్ని టీలో వేసుకుని తాగడం లేదా కూరల్లో ఉపయోగించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వెల్లుల్లి: వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ రెండు మూడు వెల్లుల్లి రెబ్బలు తినడం ఆరోగ్యానికి మంచిది. ఆలివ్ ఆయిల్: ఆలివ్ ఆయిల్‌లో ఒలియోకాంతల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కీళ్లలో మంటను తగ్గిస్తుంది. వంటల్లో ఆలివ్ ఆయిల్ ఉపయోగించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు: సరైన ఆహారంతో పాటు వ్యాయామం కూడా చాలా ముఖ్యం. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం వల్ల కీళ్లు దృఢంగా ఉంటాయి. బరువును అదుపులో ఉంచుకోవడం కూడా చాలా అవసరం. అధిక బరువు వల్ల కీళ్లపై ఒత్తిడి పెరిగి నొప్పులు వచ్చే అవకాశం ఉంది. ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం. వీటిని మానుకోవడం మంచిది. ఈ ఆహార పదార్థాలను మీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల నుంచి కొంత వరకు ఉపశమనం పొందవచ్చు. అయితే నొప్పి తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, సరైన చికిత్సతో కీళ్ల నొప్పులను జయించవచ్చు.



## వారసత్వ బట్టతలకు చెక్.. నివారణోపాయాలు ఇవిగో!

జుట్టు రాలడం అనేది వయసుతో పాటు వచ్చే సహజ ప్రక్రియ. కానీ, కొందరికి యుక్త వయసులోనే జుట్టు పలుచబడి బట్టతల రావడం ఆందోళన కలిగిస్తుంది. బట్టతల రావడానికి అనేక కారణాలున్నప్పటికీ, జన్యుపరమైన కారణాలు ప్రధానమైనవి. మీ తాత ముత్తాతలకు బట్టతల ఉంటే మీకు కూడా వచ్చే అవకాశం ఉందా? ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే, బట్టతల వెనుక దాగి ఉన్న జన్యు రహస్యాలను తెలుసుకోవాలి. వారసత్వమే ప్రధాన కారణమా? బట్టతల రావడానికి వంశపారంపర్యంగా వచ్చే జన్యువులే ప్రధాన కారణమని శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయి. ఆండ్రోజెనెటిక్ అలోపేసియా అని పిలువబడే సాధారణ బట్టతల, జన్యువుల ద్వారా సంక్రమిస్తుంది. ఈ పరిస్థితిలో, జుట్టు కుదుళ్లు చిన్నగా, బలహీనంగా మారుతాయి. దీని ఫలితంగా జుట్టు రాలడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా పురుషుల్లో నుదుటి భాగంలో, నెత్తి మధ్యలో జుట్టు రాలడం ఎక్కువగా కనిపిస్తుంది. బట్టతల అనేది ఒక సంక్లిష్టమైన లక్షణం. ఇది ఒకే జన్యువు ద్వారా కాకుండా అనేక జన్యువుల కలయిక ద్వారా ప్రభావితమవుతుంది. అంటే, మీ తల్లిదండ్రులిద్దరి నుండి సంక్రమించే జన్యువులు మీ జుట్టు ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి. కాబట్టి, మీ తండ్రికి బట్టతల లేకపోయినా, మీ తల్లి వైపు బంధువులకు ఉంటే మీకు బట్టతల వచ్చే అవకాశం ఉంది. బట్టతలకు కారణమయ్యే ఇతర అంశాలు: జన్యువులే కాకుండా, ఇతర అంశాలు కూడా బట్టతలకు కారణమవుతాయి. వాటిల్లో హార్మోన్ల అసమతుల్యత ఒకటి. ఆండ్రోజెన్ అనే హార్మోన్ జుట్టు పెరుగుదలను ప్రభావితం చేస్తుంది. ఈ హార్మోన్ స్థాయి పెరిగినప్పుడు జుట్టు కుదుళ్లు కుంచించుకుపోయి జుట్టు రాలడం మొదలవుతుంది. అంతే కాకుండా వయస్సు పెరిగే కొద్దీ జుట్టు కుదుళ్లు బలహీనమవుతాయి. దీనివల్ల జుట్టు రాలడం సాధారణం. విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు తగినంతగా తీసుకోకపోతే జుట్టు బలహీనంగా మారుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి జుట్టు రాలడానికి దారితీస్తుంది. ఒత్తిడి హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ సమస్యలు, రక్తహీనత, కొన్ని రకాల చర్మ వ్యాధులు జుట్టు రాలడానికి కారణమవుతాయి. కొన్ని రకాల మందులు, కీమోథెరపీ జుట్టు రాలడానికి దారితీస్తాయి. బట్టతలను నివారించడం ఎలా? వారసత్వంగా బట్టతల వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించవచ్చు. విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోండి. యోగా, ధ్యానం, వ్యాయామం వంటి వాటి ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. జుట్టును శుభ్రంగా ఉంచుకోవాలి. రసాయనాలతో కూడిన ఉత్పత్తులను వాడకుండా సహజమైన ఉత్పత్తులను ఉపయోగించాలి. జుట్టు రాలడం ఎక్కువగా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించి సరైన చికిత్స తీసుకోవాలి. బట్టతల అనేది ఒక సాధారణ సమస్య అయినప్పటికీ, దాని గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు. సరైన జాగ్రత్తలు, చికిత్సలతో జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. ఒకవేళ బట్టతల వచ్చినా, ఆత్మవిశ్వాసంతో ఉండటం ముఖ్యం. ఎందుకంటే, మీ వ్యక్తిత్వం మీ జుట్టు కన్నా ఎంతో విలువైంది.

## వేసవిలో శక్తినిచ్చే సూపర్ ఫుడ్స్ ఇవే!




చాలామంది వేసవికాలంలో ఎండ దెబ్బకు శరీరం డిహైడ్రేట్ అయ్యి శక్తిని కోల్పోయి నీరసంగా ఫీల్ అవుతూ ఉంటారు. అటువంటివారు సమ్మర్లో రోజంతా చురుకుగా ఉండడానికి శక్తినిచ్చే ఆరు రకాల సూపర్ ఫుడ్స్ ను తింటే మంచిదని డైటీషియన్లు చెప్తున్నారు. ఇక ఆ సూపర్ ఫుడ్స్ ఏంటి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అరటి పండ్లు అరటి పండ్లు మంచి పోషకాలతో కూడుకున్న ఆహారం. అరటి పండ్లలో పొటాషియం, కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన శీఘ్ర శక్తిని అందిస్తాయి. వీటిని ప్రీ వర్కవుట్ ఫుడ్ గా కూడా తీసుకోవచ్చు. గ్రీన్ టీ గ్రీన్ టీ కూడా మనకు శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుంది. గ్రీన్ టీ తాగితే ఇది మన శరీరంలో అలసటను తగ్గించి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు శక్తి స్థాయిలను కూడా ఇది పెంపొందిస్తుంది. కనుక ఈ సీజన్ లో గ్రీన్ టీ తాగడం ఎంతో మంచిది. పాలకూర పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఎవరైతే తక్కువ ఐరన్ స్థాయిలు కలిగి ఉంటారో వారు శక్తి హీనులుగా ఉంటారు. ఇక శక్తి వంతులుగా ఉండాలంటే కచ్చితంగా ఆహారంలో పాలకూరని భాగంగా చేసుకోవడం సూచించదగినది. చియా సీడ్స్ చియా సీడ్స్ ను కూడా మనం ఒక సూపర్ ఫుడ్ గా చెప్పుకోవాలి. చియా సీడ్స్ ను నానబెట్టి తీసుకోవడం వల్ల శక్తి వస్తుంది. ఇందులో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ మన శరీరానికి కావాల్సిన ఎనర్జీని ఇచ్చి ఎంతగానో దోహదం చేస్తాయి. డార్క్ చాక్లెట్ డార్క్ చాక్లెట్ చిన్న ముక్కను ప్రతిరోజు తింటే మన శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్లను శరీరానికి అందిస్తుంది. అలసటను తగ్గించి శక్తిని పెంచుతుంది. దృష్టిని కూడా మెరుగుపరుస్తుంది. ఓట్స్ ఓట్స్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఓట్స్ తిన్న తర్వాత మన శరీరంలో శక్తి పెరుగుతుంది. ఇక ఎండాకాలంలో అలసటతో బాధపడేవారు, శక్తి తక్కువగా ఉందని ఇబ్బంది పడేవారు,

## ఈ అలవాట్లను మార్చుకోకపోతే.. డాక్టర్లు కూడా మిమ్మల్ని రక్షించలేరు!

బరువు పెరగడం అనేది చాలా మందిని వేధించే సమస్య. కొందరికి ఇది ఆరోగ్య సమస్యల కారణంగా సంభవించినప్పటికీ, ఎక్కువ మందికి వారి రోజువారీ అలవాట్లే ప్రధాన కారణం. మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు, నిర్లక్ష్యంగా తీసుకునే ఆహారం, జీవనశైలిలో మార్పులు క్రమంగా మన బరువును పెంచుకుంటూ పోతాయి. ఈ బరువు పెంచే అలవాట్లను గుర్తిస్తే, మనం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు. జంక్ ఫుడ్, ప్రాసెస్ ఫుడ్: మొదటగా ఆహారం విషయానికి వస్తే, చాలా మంది సమయం లేకపోవడం లేదా ఇతర కారణాల వల్ల సరైన ఆహారం తీసుకోరు. దీనికి బదులుగా జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ లేదా అధిక కేలరీలు ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటారు. పిజ్జాలు, బర్గర్లు, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహారాల్లో కేలరీలు, కొవ్వులు , చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోయినా, అధిక మొత్తంలో కేలరీలు మాత్రం చేరుతాయి. ఇది క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. భోజనం చేసే వేళల్లో మార్పులు: తరువాత, చాలా మందికి భోజనం చేసే వేళలు కూడా సరిగా ఉండవు. ఒకరోజు ఉదయం 8 గంటలకు తింటే, మరోరోజు 11 గంటలకు తినడం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ గందరగోళానికి గురవుతుంది. అంతేకాకుండా, చాలా మంది రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేస్తారు. రాత్రిపూట జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది కాబట్టి, ఆహారం సరిగ్గా జీర్ణం కాక కొవ్వుగా మారే అవకాశం ఉంది. నిద్రపోయే ముందు భారీగా తినడం కూడా బరువు పెరగడానికి ఒక ముఖ్య కారణం. శీతల పానీయాలు: ఇక పానీయాల విషయానికి వస్తే, చాలా మంది శీతల పానీయాలు, చక్కెర కలిపిన జ్యూస్‌లు , ఇతర తీపి పానీయాలను ఎక్కువగా తాగుతారు. వీటిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి, కానీ పోషక విలువలు మాత్రం శూన్యం. వీటిని తాగడం వల్ల కడుపు నిండిన భావన కలగదు, కానీ శరీరానికి మాత్రం అధిక మొత్తంలో చక్కెర చేరుతుంది. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీసి, బరువు పెరగడానికి కారణమవుతుంది. నీరు తక్కువగా తాగడం కూడా బరువు పెంచే అలవాట్లలో ఒకటి. నీరు జీవక్రియను మెరుగుపరచడానికి మరియు ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. కాబట్టి, తగినంత నీరు తాగకపోతే శరీరం డీహైడ్రేషన్‌కు గురవ్వడమే కాకుండా, బరువు కూడా పెరిగే అవకాశం ఉంది.

# మార్కెట్

## మార్కెట్ కళకళ.. సెన్సెక్స్, నిఫ్టీ దూకుడు! ఇన్వెస్టర్ల పండగ!!



వరుసగా ఐదవ రోజు కూడా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ , నిఫ్టీ సూచీలు రెండూ కూడా ఉత్సాహంగా ట్రేడింగ్ ముగించాయి. రూపాయి బలం పుంజుకోవడం, విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలు తగ్గించడం, ఇంకా సమాచార సాంకేతిక రంగం షేర్లు మళ్లీ పుంజుకోవడం వంటి కారణాల వల్ల మార్కెట్ సెంటిమెంట్ ఒక్కసారిగా మారిపోయింది. నిఫ్టీ 50 సూచీ అయితే ఏకంగా 23,400 మార్కును కూడా తాకింది! గత రెండు నెల్లల్లో ఈ స్థాయికి చేరుకోవడం ఇదే మొదటిసారి. గత వారం రోజులుగా భారతీయ స్టాక్ మార్కెట్లో కనిపిస్తున్న ఈ టర్న్‌అరౌండ్‌కు ప్రధాన కారణం విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మారడమే. నెల రోజుల పాటు అమ్మకాలు చేసిన %ఖీ××%లు గత మూడు సెషన్లలో రెండు సార్లు కొనుగోలుదారులుగా మారారు. మార్కెట్‌లో కొనుగోళ్ల జోరు.. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 557.45 పాయింట్లు పెరిగి 76,905.51 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 159.75 పాయింట్లు లాభంతో 23,350.40 వద్ద ముగిసింది. మార్కెట్లో కొనుగోళ్ల జోరు స్పష్టంగా కనిపించింది. మొత్తం 2,684 స్టాకులు లాభపడగా, 1,179 స్టాకులు నష్టపోయాయి. 118 స్టాక్‌లలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ఇక వారం మొత్తం చూసుకుంటే, నిఫ్టీ 50, సెన్సెక్స్ రెండూ కూడా 4 శాతానికి పైగా పెరిగాయి. గత నాలుగేళ్లలో ఇదే అత్యుత్తమ వారం అని విశ్లేషకులు వెల్లడించారు. లాభపడ్డ %ఓ% నష్టపోయిన స్టాక్స్ ఇవే! సెక్టార్ల వారీగా చూస్తే, 13 ప్రధాన రంగాల సూచీలలో 11 లాభాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బజాజ్ ఫైనాన్స్ , బీపీసీఎల్ వంటి స్టాకులు టాప్ గెయినర్లుగా నిలిచాయి. ఒక్కో స్టాక్ దాదాపు 3 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఎం%డ%ఎమ్, విప్రో, హిందాల్కో ,ఇన్ఫోసిస్ స్టాకులు 1-2 శాతం వరకు పడిపోయి నష్టపోయిన స్టాకులుగా నిలిచాయి. మార్కెట్ జోష్‌కు రూపాయి విలువ వరుసగా ఎనిమిదవ సెషన్లో కూడా పెరగడం సానుకూల సెంటిమెంట్‌ను మరింత పెంచింది. ఇది ఈక్విటీ మార్కెట్లోకి పెట్టుబడులు పెరగడానికి దోహదపడింది. అంతేకాకుండా, మార్కెట్ పడిపోయిన తర్వాత లార్జ్-క్యాప్ స్టాకుల వాల్యుయేషన్లు ఆకర్షణీయంగా ఉండటం కూడా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. ప్రస్తుతం మనం చూస్తున్నది ఒక తాత్కాలిక ర్యాలీ మాత్రమే. ఇది 23,300-23,500 స్థాయి వరకు కొనసాగవచ్చు మార్కెట్ నిపుణులు

## హైదరాబాద్‌లో భారత్ బయోటెక్

### కణ, జన్యు చికిత్స కేంద్రం

### జీనోమ్ వ్యాలీలో రూ.650 కోట్లతో ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 20: హైదరాబాద్ ఆధారిత ఔషధ రంగ దిగ్గజం భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.. ఒక్కడి జీనోమ్ వ్యాలీలో దాదాపు రూ.650 కోట్లతో ఓ కణ, జన్యు చికిత్స (సీజీటీ) కేంద్రాన్ని ప్రారంభించింది. ఇది వైరల్ వెక్టర్ ప్రొడక్షన్ ఫెసిలిటీ కూడా అని గురువారం సంస్థ ప్రకటించింది. అలాగే దేశంలోనే ఇది తొలి వర్టికల్లీ ఇంటిగ్రేటెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావడం గమనార్హం. 'సైంటిఫిక్ సవాళ్లను ఎదుర్కోవడంలో మా ఈ సెల్, జీన్ థెరపీ ఫెసిలిటీ ఓ నూతన శకానికి నాంది పలికింది' అని ఈ సందర్భంగా కంపెనీ ఓ ప్రకటనలో తెలియజేసింది. ప్రధానంగా క్యాన్సర్ వంటి జెనెటిక్ వ్యాధుల చికిత్సల్లో ఇక మంచి ఫలితాలు రాగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చింది. ప్రస్తుతం జన్యు, కణ చికిత్సలు పెరిగిపోయాయని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా తెలిపారు. తమకున్న అనుభవంతో వైద్య విధానాన్ని మరింత మెరుగుపరుస్తామన్న ఆయన వైరల్ వ్యాక్సిన్ల తయారీలో తమ ప్రతిష్ఠ ఈ సీజీటీతో మరింత పెరగగలదన్న విశ్వాసాన్ని కనబర్చారు. ఆంకాలజీ, అరుదైన వ్యాధుల చికిత్సలపై తాము దృష్టి పెట్టామని, అందులో భాగంగా తెచ్చినదే ఈ సీజీటీ అని భారత్ బయోటెక్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాచెస్ ఎల్లా అన్నారు. కాగా, ఈ కేంద్రం 50 వేల చదరపు అడుగుల్లో విస్తరించి ఉన్నది.



## పాన్ కార్డు పోయిందా? చింతించకండి..

### నిమిషాల్లో డూప్లికేట్ కోసం అప్లై చేయండి ఇలా!

పాన్ కార్డు పోగొట్టుకోవడం లేదా దొంగిలించబడటం అనేది ఈ రోజుల్లో చాలా సాధారణం అయిపోయింది. ఎన్నో ముఖ్యమైన పత్రాలతో పాటు పాన్ కార్డును కూడా ఎక్కడో పెట్టి మర్చిపోవడం లేదా అనుకోకుండా పోగొట్టుకోవడం సహజంగా జరుగుతుంది. కానీ పాన్ కార్డు లేకపోతే అనేక పనులు ఆగిపోతాయి. ముఖ్యంగా ఆర్థికపరమైన విషయాల్లో చాలా చిక్కులు ఎదురవుతాయి. అయితే మీరు అస్సలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు! పోగొట్టుకున్న పాన్ కార్డును తిరిగి పొందడం ఇప్పుడు చాలా సులభం. మీరు ఇంట్లో కూర్చొనే ఆన్‌లైన్‌లో డూప్లికేట్ పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. పాన్ కార్డు కేవలం ఒక ప్లాస్టిక్ ముక్క మాత్రమే కాదు, అది మీ గుర్తింపుకు చిహ్నం. ఈ రోజుల్లో పాన్ కార్డు ఒక ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలన్నా, కొత్తగా బ్యాంకు ఖాతా తెరవాలన్నా, ఇంకా మరెన్నో ముఖ్యమైన పనులకు పాన్ కార్డు తప్పనిసరి. ఒకవేళ మీ పాన్ కార్డు పోతే, మీరు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే, పాన్ కార్డు పోగొట్టుకున్న వెంటనే డూప్లికేట్ కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా ముఖ్యం. ఇప్పుడు డూప్లికేట్ పాన్ కార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలుసుకుందాం రండి.. డూప్లికేట్ పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే విధానం: అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి: మొదటగా మీరు (నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్) అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలి. వెబ్‌సైట్ చిరునామాను గూగుల్‌లో సెర్చ్ చేసి తెలుసుకోవచ్చు లేదా నేరుగా వెబ్‌సైట్‌కు వెళ్లడానికి ప్రయత్నించవచ్చు. వివరాలను నమోదు చేయండి: వెబ్‌సైట్‌లో డూప్లికేట్ పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే విభాగానికి వెళ్లండి. అక్కడ మీరు మీ పాన్ కార్డు నంబర్ (గుర్తుంటే), మీ 10 అంకెల ఆధార్ నంబర్ మరియు, మీ పుట్టిన తేదీని నమోదు చేయాలి. మీరు ఈ వివరాలను జాగ్రత్తగా , సరిగ్గా నమోదు చేయాలి.



# విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్

### భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీ

### అవసరమైన మేర రోడ్ల విస్తరణ

### నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి

### విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష



అమరావతి : నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్షించారు. అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు- తెలిపారు. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించామన్నారు. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు- చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు- చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ-, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆన్‌లైలో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు- చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ఎ÷-లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీ-డీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు- మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు. వైజాగ్ అభివృద్ధిపై సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ఎ÷-లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్ష విస్తృత్తంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లు-గానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ఎ÷-లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

## పోసానికి గుంటూరు కోర్టు బెయిల్

### నేడు విడుదలయ్యే అవకాశం

గుంటూరు : వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు- కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకు నేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ-వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదం

### ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా దాడి

### కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు

### దాడి ఘటనపై విచారణకు ఛైర్మన్ కొనకళ్ల ఆదేశం

బెంగళూరు : పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా జరిగిన దాడిపై ఏపీ ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. ఈ దారుణంపై కర్ణాటక అధికారులకు ఫిర్యాదు చేయగా.. అక్కడి ఉన్నతాధికారులు కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై సస్పెన్షన్ వేటు- విధించారు. ఏపీఎస్‌ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై విచారణ జరపాలని బెంగళూరులోని ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు. కడప జిల్లా ఆర్టీసీ డ్రైవర్‌పై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ తీవ్రంగా దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రొద్దుటూరు డిపోలో పనిచేసే ఎన్‌ఆర్ఎస్ రెడ్డి విధి నిర్వహణలో భాగంగా గురువారం బెంగళూరుకు వెళ్లగా.. పార్కింగ్ విషయంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఎన్‌ఆర్ఎస్ రెడ్డిపై కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ముఖంపై పిడిగుద్దులు కురిపిస్తూ.. కింద పడేసి కాళ్లతో తన్నాడు. బాధతో అతడు ఆర్తనాదాలు చేసినా వదలకుండా చితకబాదాడు. ఈ ఘటనపై ఏపీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాలు మండిపడ్డాయి. తక్షణమే కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసేలా ఏపీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. దీంతో ఈ వ్యవహారంపై ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. బెంగళూరులోని ఏపీఎస్‌ఆర్టీసీ ట్రాఫిక్ మేనేజర్ ద్వారా కర్ణాటక అధికారులకు ఫిర్యాదు చేయించడంతో సదరు ఆర్టీసీ డ్రైవర్‌ను సస్పెండ్ చేశారు. బెంగళూరులో ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి ఘటనపై ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును ఆదేశించారు. దాడి చేసిన కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌పై చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలని సూచించారు. దాడికి గురైన ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఎండీకి ఆదేశాలు జారీ చేశారు.

## ఎస్సార్ కళాశాలలో పి 4 జిల్లా స్థాయి పోటీలు నిర్వహణ

విజయవాడ : ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేదరిక నిర్మూలన జీరో ప్రవర్తి అనే అంశంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వారు వ్యాసరచన వకృత్వం, పోస్టర్ మేకింగ్ జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలను ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 10:30 గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు దిగ్విజయంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ-లకు ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పిబి సిద్ధార్థ కళాశాల, విజయ ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ వుమెన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పి 4 అనే అంశంపై విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జడ్జిలుగా ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లేటి రమేష్, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ అజయ్ బాబు, డాక్టర్ రాధిక, డాక్టర్ పి ఎల్ అండ్ దాస్ డాక్టర్ భాను ప్రసాద్ వ్యవహరించారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో పల్టీ

### 17మందికి గాయాలు.. 5గురి పరిస్థితి విషమం

మహబూబాబాద్ : కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తాకొట్టడంతో 17మందికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపుర గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ఉన్నవారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సుల్లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.

## ఎపిలో డ్రగ్స్, మెడికల్ షాపులపై దాడులు

### డిజిపి ఆదేశాలతో ఈగిల్ బృందాల తనిఖీలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం. స్నేహిత, డ్రగ్స్ ఏడి నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజెన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టు-కున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి. అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ వెల్లడించారు.

## వైకాపాలో పొమ్మనలేక పొగపెట్టారు

### ఓడిని రజనీని పేటకు ఇన్‌ఛార్జ్ చేశారు

### త్వరలోనే టిడిపిలో చేరుతానన్న మర్రి రాజశేఖర్

అమరావతి : మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజిపై మాజీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో గుర్తింపు లేదు.. తనను చులకనగా చూశారని ధ్వజమెత్తారు. శుక్రవారం మర్రి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. రజినీని బలోపేతం చేయడానికి తనను అవమానించారని మండిపడ్డారు. త్వరలో టీడీపీలో చేరుతానని మర్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ నుంచి తాను వెళ్లిపోవడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి వైఖరినే కారణమని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తామని ఇవ్వలేదని మర్రి రాజశేఖర్ చెప్పారు. 2023 చివర్లో ఎమ్మెల్సీ ఇచ్చారని మర్రి రాజశేఖర్ గుర్తుచేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన రజినీని చిలకలూరిపేట ఇన్‌చార్జ్‌ని చేశారని చెప్పారు. వైసీపీకి మర్రి రాజశేఖర్ రాజీనామా చేయడంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజినీ స్పందించారు. మర్రి రాజశేఖర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని విడదల రజనీ అన్నారు. మర్రి కుటు-ంబానికి వైఎస్ కుటు-ంబం ఎంతో గౌరవం ఇచ్చిందని తెలిపారు. మర్రి గెలుపు కోసం వైఎస్సార్ ప్రచారం చేశారని గుర్తుచేశారు. రెడ్‌బుక్ పాలనలో తన వాయిస్ వినిపించి ఉంటే.. మర్రి గౌరవం ఇంకా పెరిగి ఉండేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చెబితేనే తాను గుంటూరు వెస్ట్ నుంచి పోటీ- చేశానని విడదల రజినీ తెలిపారు. మర్రి రాజశేఖర్ రాజీనామా ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఎమ్మెల్సీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను మర్రి రాజశేఖర్ కోరారు. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో టీ-డీపీలో (÷ఉ) చేరుతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. రాజీనామాకు ముందు రాజశేఖర్‌ను వైసీపీ అగ్రనేతలు బుజ్జగించేందుకు ప్రయత్నించారు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను టీ-డీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నానని మర్రి రాజశేఖర్ అన్నారు.

## వరుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

### ఎసి సద్దాంగా ఊహించుకున్న జగన్

### అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం

### జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు

విజయవాడ : వైసీపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శీశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శీశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

## హమాస్‌కు మద్దతుగా సోషల్ మీడియా ప్రచారం

వాషింగ్టన్ : పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తరపున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో భారతీయ విద్యార్థి బాదర్‌ఖాన్ సూరిని అమెరికా భద్రతా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాదర్ ఖాన్ వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో రీసెర్చర్‌గా ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి వర్జీనీయాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు- ఆయన్ని అరెస్టు చేశారు. ఆయన వీసాను కూడా రద్దు చేసినట్లు- యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ-స్ (డిహెచ్ఎస్) తెలిపింది. సోషల్ మీడియాలో హమాస్‌కు మద్దతు ప్రచారం చేయడంతో.. అతన్ని అదుపులోకి తీసుకున్నామని, ఆయన్ని భారత్‌కు పంపించే ప్రయత్నాలు చేస్తున్నట్లు- డిహెచ్ఎస్ స్పష్టంచేసింది. కాగా, తన అరెస్టు, బహిష్కరణపై బాదర్‌ఖాన్ ఇమ్మిగ్రేషన్ కోర్టులో సవాల్ చేశారు. తన భార్య పాలస్తీనా మూలాలు ఉండడంతోనే అమెరికా ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని, తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని బాదర్ ఖాన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బాదర్‌ఖాన్ భారత్‌కు చెందిన వ్యక్తి. అయితే అతని స్వస్థలంకి సంబంధించిన వివరాలపై స్పష్టత లేదు. అయితే అతని విద్యాభ్యాసం భారత్‌లోనే గడిచినట్లు- తెలుస్తోంది. న్యూఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీలో పీస్ అండ్ కాన్‌ఫ్లిక్ట్ స్టడీస్‌పైన పిహెచ్‌డి చేశారు. ఆ తర్వాత ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతిస్థాపనకు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేశారు. అమెరికాకు వలస వెళ్లిన బాదర్.. మఫెజ్ అహమద్ యూసఫ్ అనే పాలస్తీనా మూలాలు ఉన్న అమెరికన్ పౌరురాలిని వివాహం చేసుకున్నారు. అయితే ఆమె తండ్రి హమాస్‌లో కీలక నేత అయిన అహ్మద్ యూసెఫ్‌గా డిహెచ్ఎస్ ప్రకటించింది.

## ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

### చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన

అమరావతి : ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

## యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది.. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసినందుకు ఇటీవల హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం విదితమే. దీనిపై హైకోర్టును ఆశ్రయించారు శ్యామల.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత.. శ్యామలను అరెస్టు చేయవద్దంటూ పోలీసులను ఆదేశించింది.. దీంతో, ఆమెకు బిగ్ రిలీఫ్ దక్కినట్టు- అయ్యింది.. ఇదే సమయంలో.. విచారణకు సహకరించాలని యాంకర్ శ్యామలను ఆదేశించింది హైకోర్టు.. సోమవారం నుండి పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.. ఇక, నోటీసు ఇచ్చి విచారణ కొనసాగించవచ్చు అని తెలంగాణ హైకోర్టు పేర్కొంది.. కాగా, బెట్టింగ్ యాప్సను ప్రమోట్ చేసినందుకు శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన విషయం విదితమే.. శ్యామలతో పాటు- బెట్టింగ్ యాప్స ప్రమోట్ చేసిన కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు పెట్టారు పోలీసులు.. ఇప్పటికే ఈ కేసులో యాంకర్ విష్ణుప్రియ, రీతూచౌదరిని గురువారం రోజు పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్నించిన విషయం విదితమే..

## నారా దేవాన్ష్ పుట్టినరోజు

### శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం

తిరుమల : టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాన్ష్ కూడా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాదాలకు ఒకరోజు అయ్యే ఖర్చును టీటీడీ అన్నదాన ట్రస్ట్‌కు చంద్రబాబు విరాళంగా అందజేశారు.



## మత్తేక్కిస్తున్న వామికా గబ్బి

సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.





## ఆ స్టార్ హీరో నాకన్నా చిన్నపిల్లాడిలా కనిపిస్తాడు : జాన్వీకపూర్

బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఈ బ్యూటీ దేవర సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ మెప్పించి మంచి మార్కులు కొట్టేసింది జాన్వీ. ఇక ఇప్పుడు ఈ అమ్మడు దేవర 2లో నటిస్తుంది. అలాగే రామ్ చరణ్ తోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వీ కపూర్ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆయన వయసు రోజు రోజుకు తగ్గుతుంది అని చెప్పుకొచ్చింది. ఇంతకూ ఆ స్టార్ హీరో ఎవరో తెలుసా.? మీరు గెస్ చేసే ఉంటారు ఆయన ఎవరో కాదు సూపర్ స్టార్ మహేష్ బాబు. గతంలో ఓ ఇంటర్వ్యూలో మహేష్ గురుంచి జాన్వీ మాట్లాడింది. మహేష్ బాబు గురించి మాట్లాడుతూ.. ఆయనకు వయసు అవ్వదు. ఆయనకు రోజు రోజుకు వయసు తగ్గిపోతుంది. ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. కొన్నిసార్లు నా కన్నా చిన్నవాడిగా కనిపిస్తారు అని తెలిపింది జాన్వీ. ఈ కామెంట్స్ ను మహేష్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే ఒడిశాలో షూటింగ్ పూర్తి చేశారు టీమ్. అలాగే జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది.



## టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్‌కు చుక్కలు చూపించిన కీర్తిసురేష్

టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్లు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియాలో ప్రతి షాపింగ్ మాల్‌లో లేదా మెట్రో సీటీలలోని విధులలో కనిపిస్తుంటారు. కేవలం ఐస్‌క్రీమ్ అమ్మడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఐస్‌క్రీమ్ ఇవ్వకుండా ఒక ఆట ఆడుకుంటారు. ఐస్‌క్రీమ్ కోన్‌ను కస్టమర్‌కు ఇచ్చేలా చేసి, చివరి క్షణంలో దాన్ని తిరిగి లాగేసుకుంటారు. ఐస్‌క్రీమ్‌ను పైకి ఎత్తడం, తిప్పడం, లేదా కోన్‌ను ఖాళీగా ఇచ్చి ఆశ్చర్యపరచడం వంటివి చాలా వరకు వీడియోలలో చూసే ఉంటాము. అయితే టర్కిష్ ఐస్‌క్రీమ్ తిందాం అని షాప్‌కి వెళ్లిన స్టార్ నటి కీర్తి సురేష్‌ని చాలాసేపు ఆటపట్టించాడు ఒక ఐస్‌క్రీమ్ వెండర్. ఐస్‌క్రీమ్ ఇచ్చినట్లే ఇచ్చి తీసుకోవడం. మళ్లీ కోన్ కీర్తి సురేశ్ చేతిలో పెట్టడం చేశాడు. చివరగా కీర్తి చేతిలో ఐస్‌క్రీమ్ పెట్టాడు. అయితే ఐస్‌క్రీమ్ ఇచ్చిన అనంతరం అసలు ఆటను చూపించింది కీర్తి సురేష్. తన వద్ద ఉన్న డబ్బులను తీసుకోమంటూ వాళ్లు వాడిన ట్రిక్ వారిమీదే ప్రయోగించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



## నేను వోడ్కాను తప్పితే.. దేనినీ ప్రమోట్ చేయను : రాంగోపాల్‌వర్మ

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వివాదం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలువురు తెలుగు సినీ సెలబ్రిటీలతో పాటు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. అయితే తాజాగా ఈ వివాదంపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించాడు. రామ్ గోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం శారీ. యథార్థ సంఘటనల ఆధారంగా వస్తున్న ఈ చిత్రంలో ఆరాధ్య దేవి కథానాయికగా నటిస్తుంది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా.. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆర్వీప్రొడక్షన్స్ పతాకంపై రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 04న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకలో ఆర్జీవీ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ గురించి మాట్లాడుతూ.. నేను బెట్టింగ్ యాప్స్ గురించి తెలియదు. ఎందుకంటే ఇంతకుమందు కూడా నేను ఎటువంటి యాడ్‌లలో నటించలేదు. అలాగే నా సోషల్ మీడియా అకౌంట్స్‌ని కూడా ప్రమోషన్‌కి వాడలేదు. ఒకవేళ నేను ప్రమోట్ చేయాలి అనుకుంటే వోడ్కానే ప్రమోట్ చేస్తా.. బెట్టింగ్ యాప్స్ కాదు. ఎందుకంటే కొన్ని ప్రమోట్ చేయాలంటే అవి లీగలా కాదా అనేది ఎవరికి తెలిసి ఉండదు. ప్రభుత్వం ఇవి లీగల్ అని ప్రజలకు అవగాహన కల్పించాలి. స్టార్ నటులను తీసుకుంటే బెట్టింగ్ యాప్స్ కాకుండా చాలా బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తూ ఉంటారు. అవి లీగల్ అని ఎలా తెలుస్తది. సడన్‌గా ఒకరోజు వచ్చి అవి ప్రమోట్ చేయడం నేరం అంటారు. ప్రభుత్వం అవెర్‌నెస్ క్రియేట్ చేయాలంటూ ఆర్జీవీ చెప్పుకోచ్చాడు.



## అప్పటికీ.. ఇప్పటికీ శ్రీయది ఒకటే అందం

టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్స్‌తో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫోటో షూట్స్‌తో కుర్రకారు మతిపోగొడుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.

## సోషల్‌మీడియాలో ఫొటోలతో మేఘాఆకాశ్ హల్‌చల్

టాలీవుడ్ హీరోయిన్ మేఘా ఆకాష్‌కు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా సినిమాల్లో సైలెంట్ అయిన ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఏ అమ్మడి అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. నితిన్ నటించిన లై సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది ఈ బ్యూటీ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కాగా.. అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది మేఘా. మొదటి సినిమాతోనే తెలుగు అడియన్స్ కు దగ్గరైంది. కానీ ఆ తర్వాత కథానాయికగా అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఈ మూవీ తర్వాత మరోసారి నితిన్ సరసన ఛల్ మోహన్ రంగ చిత్రంలో నటించినప్పటికీ ఈ మూవీ కూడా నిరాశపరిచింది. కానీ నటన పరంగా మేఘా ఆకట్టుకుంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com